సాక్షి
నల్లగొండ
బుధవారం, 16, ఆగస్టు, 2023



రూ.323కోట్ల ఆస్తుల పంపిణీ

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో రూ.323.25 కోట్ల విలువైన ఆస్తులను పంపిణీ చేశారు. - 8లో



భాగస్వాములు కావాలి

దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని ఎంజీయూ వీసీ గోపాల్‌రెడ్డి అన్నారు. - 10లో



పోలీసుల అదుపులో..

శాలిగౌరారం మండలానికి చెందిన చిట్టీల వ్యాపారి సత్యనారాయణను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. - 10లో

న్యూస్‌రీల్

నేటి నుంచి బీజేపీ నిరసన కార్యక్రమాలు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బుధవారం నుంచి ఈనెల 18 వరకు బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న పల్లెబాట, బస్తీబాట కార్యక్రమంలో డబుల్‌బెడ్ రూం ఇళ్లు, రైతుబంధు, బీసీబంధు రాని వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 17న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా, 18న అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఈ కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కలెక్టరేట్‌లో స్వాతంత్య్ర వేడుకలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్

నల్లగొండ : కలెక్టరేట్ ఆవరణలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా అధికారులకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో సమరయోధులు, మహనీయుల ప్రాణ త్యాగం, పోరాటాల ఫలితంగా మనకు స్వాతంత్య్రం లభించిందని తెలిపారు. త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి నివాళి



శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ ఉద్యమ మలిదశ అమరుడు శ్రీకాంతాచారి జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంతాచారి చేసిన త్యాగాన్ని ప్రజలు ఎప్పటికి మర్చిపోరని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, గుంటోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో వామపక్షాల ప్రాతినిధ్యం అవసరం



వీరారెడ్డి స్తూపం వద్ద మాట్లాడుతున్న రంగారెడ్డి

మిర్యాలగూడ : ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వామపక్షాలు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన రాగిరెడ్డి వీరారెడ్డి 42వ వర్ధంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీరారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో డబ్బులు ఉన్న వారే పోటీ చేస్తున్నారని ప్రజల కోసం పనిచేసే నాయకులు కరువయ్యారని చెప్పారు. పేదలకు భూమి పంచాలని రాగిరెడ్డి వీరారెడ్డి వీరోచిత పోరాటం చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముడావత్ రవినాయక్, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరుశురాములు, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, వినోద్‌నాయక్, అంజాద్, గాదె పద్మ, రామ్మూర్తి, పాదూరి గోవర్ధని, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామి



"ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించింది. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాటం ఇక్కడి ప్రజల్లో చైతన్యం రగిలించింది. ఆ నాటి స్ఫూర్తి, ఆత్మగౌరవ నినాదంతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల కాలంలో అభివృద్ధి.. సంక్షేమం ఒక్కతాటిపై నడుస్తున్నాయి.

– స్వాతంత్య్ర వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న శాసన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ

- ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లా టాప్
- సాగు నీటి ప్రాజెక్టులకు భారీగా నిధులు
- విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- కలిసికట్టుగా పనిచేసి బంగారు తెలంగాణ సాకారం చేద్దాం
- స్వాతంత్య్ర వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ : పదేళ్ల స్వపరిపాలనలో జిల్లా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ ఎండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించి మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. కేసీఆర్ సారథ్యంలో దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగింది. ధాన్యం కొనుగోళ్లలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉంటే.. రాష్ట్రంలో నల్లగొండ ఫస్ట్ ఉంది. జిల్లాలో 4.83 లక్షల మంది రైతులకు రూ.714 కోట్ల రైతుబంధు అందజేశాం. రూ.లక్షలోపు వ్యవసాయ రుణాలను మాఫీ చేస్తున్నాం. ప్రతి ఐదు వేల మంది రైతులకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి క్లస్టర్ పరిధిలో రైతు వేదికలు నిర్మించాం. రైతుల అవసరాల నిమిత్తం రూ.56 కోట్లతో 27 గోదాముల నిర్మాణం చేపట్టాం. నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్, పీఏపల్లిలో దొండ మార్కెట్ నిర్మించాం. ఆయిల్‌ఫాం సాగును ప్రోత్సహిస్తూ రైతులకు రూ.9.61లక్షల రాయితీని అందించాం.

పూర్తవుతున్న ప్రాజెక్టులు..

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు సాగునీటి రంగంలో తీరని అన్యాయం జరిగింది. స్వరాష్ట్రంలో కేసీఆర్ సాగునీటికి పెద్దపీట వేయడంతో ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయింది. ఎస్ఎల్‌బీసీకి ఇప్పటివరకు రూ.2,433 కోట్లు చేశాం. సాంకేతిక కారణాలతో టన్నెల్ పనుల్లో జాప్యం జరుగుతోంది. ఉదయ సముద్రం లిఫ్టు ఇరిగేషన్ ప్రారంభించి రూ.524 కోట్లు ఖర్చు చేశాం. డిండి లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 3.61లక్షల ఎకరాలకు నీరందించేందుకు రూ.6,190 కోట్ల అంచనాతో ప్రారంభించి రూ.2,882 కోట్లు ఖర్చు చేశాం. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించడంతో సాగు పెరిగిందన్నారు.

ఇంటింటికీ తాగునీరు..

మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్లాల ద్వారా సురక్షిత నీరు అందిస్తున్నాం. దీనివల్ల ఫ్లోరోసిస్ పీడ పూర్తిగా అంతమైంది. దేశంలో ఏరాష్ట్రం ఇవ్వని విధంగా తెలంగాణగా ఇంటింటికి నల్లాల ద్వారా నీటిని ఇస్తోందని కేంద్రమే ప్రకటించింది.

పటిష్టంగా ప్రజా పంపిణీ..

తెలంగాణ ఏర్పాటైనాక కుటుంబంలో ఉన్న అందరికీ 6 కిలోల చొప్పున రేషన్ బియ్యం అందిస్తున్నాం. జిల్లాలో 991 రేషన్‌షాపుల ద్వారా 4,66,507 కుటుంబాలకు బియ్యం అందుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ రేషన్ డీలర్లకు ఇచ్చే కమీషన్‌ను రూ.70 నుంచి రూ.140కి పెంచారు.

ఆసరా పింఛన్లు..

నాటి ప్రభుత్వాలు రూ.200 పింఛన్ ఇస్తే దాన్ని తెలంగాణాలో రూ.2016 ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.4016 ఇస్తున్నాం. డయాలసిస్ పేషంట్లు, బోధకాలు వ్యాధిగ్రస్తులు, ఒంటరి మహిళలకు కూడా ఫించన్లు అందిస్తున్నాం.

దళితుల సమగ్రాభివృద్ధి..

దళితబంధు పథకం కింద జిల్లాలో ఇప్పటి వరకు 517 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున రూ.57.70 కోట్లు అందించాం. రెండో విడతలో 5,687 కుటుంబాలకు రూ.568.70 కోట్లు అందించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. గిరిజనులకు పోడు భూములకు పట్టాలు అందించాం.





గౌరవ వందనం స్వీకరిస్తున్న గుత్తా



హాజరైన వివిధ శాఖల అధికారులు, అతిథులు

విద్య, వైద్యంలో ముందంజ

మన ఊరు, మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలో కొత్తగా 12 ఎస్సీ, 13 ఎస్టీ, 15 బీసీ గురుకులాలు ఏర్పాటు చేశాం. నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని రూ.36 కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలోని మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతోపాటు వైద్యులు, సిబ్బందిని కూడా నియమించాం. కంటి వెలుగు ద్వారా 15లక్షల మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసి 2.32లక్షల మందికి రీడింగ్ అద్దాలు అందించాం. కేసీఆర్ కిట్ ప్రవేశ పెట్టడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 69 శాతం ప్రసవాలు జరుగుతున్నాయి.

బీసీలకు రూ.లక్ష సాయానికి సంబంధించి 3,048 లబ్ధిదారులకు రూ.17.27 కోట్లు మంజూరు చేశాం.

అభివృద్ధి పథంలో గ్రామాలు, పట్టణాలు

పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మౌలిక సదుపాయలు కల్పిస్తున్నాం. నల్లగొండ మున్సిపాలిటీల్లో రూ.1034 కోట్ల 95లక్షలతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. నల్లగొండలో ఐటీ టవర్స్ నిర్మాణం పూర్తికావొచ్చింది. నాగార్జునసాగర్‌లో బుద్ధవనం నిర్మించడం నిర్మించాం. నకిరేకల్ నుంచి నాగార్జునసాగర్ వరకు జాతీయ రహదారి 565 నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. డబుల్ బెడ్రూం ఇళ్లను అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేశాం. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరించాం. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ శాఖ సేవలు అభినందనీయం. అందరం కలిసికట్టుగా శ్రమించి బంగారు తెలంగాణ కలను సాకారం చేసుకుందాం. జిల్లా సర్వతోముఖాభివృదికి కృషి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీకి వందనాలు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కర్ణన్, జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, రవీంద్రకుమార్, నోముల భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఎస్పీ అపూర్వరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్వరలో యాదాద్రి పవర్‌ప్లాంట్ ప్రారంభం..

దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 5,600 ఎకరాల్లో రూ.30 వేల కోట్లతో 4000 మెగావాట్ల సామర్థ్యం గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. డిసెంబర్ నాటికి 3 యూనిట్లు పూర్తవుతాయి. త్వరలోనే పవర్ ప్లాంట్ ప్రారంభిస్తాం.

వృత్తిదారుల సంక్షేమం..

ఉచిత విద్యుత్ పథకం కింద నాయీ బ్రాహ్మణులు, రజకులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. మత్స్యకారుల కోసం చెరువుల్లో చేప పిల్లలు పోస్తున్నాం. యాదవులకు గొర్రెల పంపిణీ కింద మొదటి విడత 28,234 యూనిట్లు పంపిణీ చేశాం. రెండో విడతలో ఇప్పటివరకు 712 యూనిట్లు అందించాం. చేనేత కార్మికులను ఆదుకునేందుకు బతుకమ్మ చీరల తయారీని అప్పగించాం. నేతన్నకు చేయూత పథకం ద్వారా జిల్లాలో రూ.3 కోట్లతో రెండు చేనేత క్లస్టర్లను మంజూరు చేశాం. గౌడ కులస్తులను ఆదుకునేందుకు చెట్ల రకం బకాయిలను రద్దు చేశాం.

ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

- నేడు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రాక
- భువనగిరిలో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశం
- బల ప్రదర్శనకు సిద్ధమైన నాయకులు

సాక్షి, యాదాద్రి: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం భువనగిరిలో జరగనుంది. పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్, కర్ణాటకలోని హంగల్ ఎమ్మెల్యే శ్రీనివాస్ మానే, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మరికొందరు ముఖ్యనాయకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, ఇబ్రహీంపట్నం, జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి కాంగ్రెస్‌కు చెందిన అన్ని విభాగాల నాయకులు సమావేశంలో పాల్గొంటారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన వారితోపాటు రానున్న ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు, పీసీసీ ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులను ఈ సమావేశానికి ఆహ్వానిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో పోటీచేయాలనుకునే వారి నుంచి పార్టీ కోఆర్డినేటర్ దరఖాస్తులు తీసుకోనున్నారు. దీంతో నాయకులు బలపదర్శనకు సిద్ధమయ్యారు. ఎంత మంది పోటీ చేయడానికి ముందుకు వచ్చినా దరఖాస్తులను తీసుకోనున్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి రానున్న ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తే విజయావకాశాలు ఉంటాయని తెలుసుకుంటారు. ఉదయం 11 గంటలకు భువనగిరిలోని సాయి కన్వెన్షన్‌లో సమావేశం జరుగుతుందని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

చరిత్రలో నిలిచిపోయేలా సీఎం సభ

- సన్నాహక సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి



సీఎం కేసీఆర్ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీ తదితరులు

సూర్యాపేట : చరిత్రలోని నిలిచిపోయేలా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 20న సీఎం కేసీఆర్ సభ ఉంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా జిల్లాగా మారిన సూర్యాపేటలో ఊహకందని రీతిలో అభివృద్ధి జరిగిందన్నారు. ఆ క్రమంలో నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయ భవన సముదాయం, ఎస్పీ కార్యాలయం, సమీకృత మార్కెట్ భవనంతో పాటు మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. రుణమాఫీ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పోడు భూములకు పట్టాలు ఇవ్వడం, వీఆర్‌ఏలను క్రమబద్ధీకరించడంలాంటి నిర్ణయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకోవడంతో విపక్షాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయని ఆ షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకునేలా లేవని వ్యాఖ్యానించారు. 12 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా కేసీఆర్ ఖిల్లాగా మారిందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఈ 12 స్థానాల్లో ఎగిరేది గులాబీ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగేందర్‌రావు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎన్. భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య,యాదాద్రి జిల్లా జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'రుణమాఫీ' జమ

- డీసీసీబీ పరిధిలో రూ.లక్షలోపు రుణాలకు రూ.104 కోట్ల 7లక్షలు విడుదల
- ఇప్పటికే రూ.25 వేల లోపు రుణాలు రూ.14.87 కోట్లు మాఫీ
- 31 బ్రాంచీల్లో 36,205 మంది రైతులకు ప్రయోజనం



నల్లగొండ అగ్రికల్చర్ : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు లక్షలోపు పంట రుణాలను మాఫీ కోసం నిధులను విడుదల చేసింది. 2018 డిసెంబర్ 11వ తేదీలోపు తీసుకున్న పంట రుణంలో రూ.లక్షలోపు మాఫీ చేస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని 31 బ్రాంచీల్లో పంట రుణాలను తీసుకున్న 36,205 మంది రైతులకు రుణమాఫీ వర్తించింది. రూ.99,999 వరకు పంట రుణాలు ఉన్న రైతులందరికీ ఖాతాల్లో బుధవారం నుంచి రుణమాఫీ డబ్బులను జమ చేయనున్నారు.

మూడేళ్ల క్రితమే రూ.25 వేలలోపు మాఫీ..

రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల క్రితం రూ.25 వేలలోపు పంట రుణాలను మాఫీ చేసింది. అప్పట్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలోని 31 బ్రాంచీల్లో 13,666 మంది రైతులకు సంబంధించిన రూ.14.87 కోట్లు మాఫీ అయ్యాయి. కానీ గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ విషయంలో ఎటూ తేల్చకపోవడంతో రైతులు కొంత ఆందోళనకు గురయ్యారు. ప్రభుత్వం మాఫీ చేస్తుందన్న ధీమాలో అనేక మంది రైతులు పంట రుణాలను చెల్లించలేదు. చాలామంది కనీసం రెన్యూవల్ కూడా చేసుకోలేదు. దీంతో రైతులపై వడ్డీ భారం పడింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూ.లక్షలోపు పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి రూ.104 కోట్ల 7లక్షలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు విడుదల చేసింది. దీంతో సహకార సంఘాల ద్వారా పంట రుణాలను తీసుకున్న రైతులకు ఊరట లభించింది. నల్లగొండ జిల్లాలోని 14 బ్రాంచీలు, సూర్యాపేట జిల్లాలో 9, యాదాద్రిభువనగిరి జిల్లా పరిధిలోని 8 బ్రాంచీల పరిధిలో కలిపి మొత్తం 31 బ్రాంచీల్లో 22,539 మంది రైతులకు లబ్ధి చేకూనుంది.

రెండు దఫాల్లో 36,205 మందికి..

మొదటి దఫా, రెండో దఫాలలో కలిపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిన 36,205 మంది రైతులకు సంబంధించిన పంటరుణాలు రూ.118 కోట్ల 94లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసింది. నెలాఖరులోగా మాఫీ సొమ్ము రైతుల ఖాతాల్లో జమ చేయడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధికారులు చర్యలు చేపట్టారు. 2018 డిసెంబర్ 11లోపు పంటరుణాలను తీసుకుని తిరిగి చెల్లించిన రైతు ఖాతాల్లో కూడా రుణమాఫీ డబ్బులను జమచేయనున్నారు. ఆ రైతులు తిరిగి ఖాతాల నుంచి డబ్బులు తీసుకోవచ్చు.

ముఖ్యమంత్రికి ధన్యవాదాలు..



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు పంట రుణాలను మాఫీ చేసిందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు జగదీష్ రెడ్డి, నిరంజన్‌రెడ్డికి ధన్యవాదాలు. డీసీసీబీ పరిధిలోని 36,205 మంది రైతులకు రూ.118 కోట్ల 94లక్షలు పంటరుణాలు మాఫీ అవుతున్నాయి. మాఫీ సొమ్ము బుధవారం నుంచి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తాం.

– గొంగిడి మహేందర్‌రెడ్డి, చైర్మన్, డీసీసీబీ

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి: మట్టపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణాన్ని మంగళవారం అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుప్రభాతసేవ, నిత్య హోమం, మూలవిరాట్ స్వామికి పంచామృతాభిషేకం చేశారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి, రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లకు అష్టోత్తర, సహస్ర,కుంకుమార్చనలు గావించారు. నూతన పట్టు వస్త్రాలతో స్వామిఅమ్మవార్లను అలంకరించి ఎదుర్కోళ్లమహోత్సవ సంవాదం చేపట్టారు. అనంతరం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, రుత్విగ్వరణం, మధుపర్క పూజ ,మాంగల్య ధారణ, తలంబ్రాలతో కల్యాణతంతు ముగించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్, కృష్ణమాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణా చార్యులు పాల్గొన్నారు.

200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ర్యాలీ



స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా హాలియాలో 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న టైం స్కూల్ విద్యార్థులు – హాలియా

అంబరాన్నంటిన సంబురం

నల్లగొండలో..


స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న మండలి చైర్మన్ గుత్తా


నల్లగొండలోని జెడ్పీహెచ్‌హెచ్‌ఎస్ విద్యార్థినుల జెండా ప్రదర్శన


గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థుల ఆర్మీ జవాన్ల యుద్ధ ప్రదర్శన


వేడుకలకు హాజరైన అవార్డు గ్రహీతలు, అధికారులు తదితరులు

సూర్యాపేటలో..


స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా సూర్యాపేట పరేడ్ గ్రౌండ్‌లో స్వాతంత్య్ర సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి


రైతుబంధు శకటం ప్రదర్శిస్తున్న సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ


సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు


స్వయం సహాయక సంఘాలకు చెక్కులు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

యాదాద్రి భువనగిరిలో..


యాదాద్రి కలెక్టరేట్‌లో స్వాతంత్య్ర వేడుకల్లో పరేడ్ చేస్తున్న పోలీసులు


సాంస్కృతిక నృత్య ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు



జిల్లా మహిళా సమాఖ్య అభివృద్ధికి చెక్కు అందజేస్తున్న విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్యే గాదరి కిశోర్, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి


దివ్యాంగులకు సహాయ పరికరాలు పంపిణీ చేసిన విప్ గొంగిడి సునీత, చిత్రంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, డీసీపీ రాజేష్‌చంద్ర

ఉత్తమ సేవలకు గుర్తింపు


ఏఎస్పీ వర ప్రసాద్‌రావుకు పోలీస్ మెడల్ వచ్చిన సందర్భంగా మొక్క ఇచ్చి అభినందిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, ఎస్పీ అపూర్వరావు

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ఆయా శాఖల అధికారులకు గుర్తింపు లభించింది. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన వేడుకల్లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయా శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.


చంద్రవదన, సూపరింటెండెంట్, కలెక్టరేట్ | విజయ్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ (ఎలక్షన్) | ప్రసాద్, తహసీల్దార్, నకిరేకల్ | నరేష్, నయాబ్ తహసీల్దార్, మునుగోడు | రాధ, డీఏఓ, మిర్యాలగూడ | శివశంకర్, నయాబ్ తహసీల్దార్ మాడ్గులపల్లి


సంఘమిత్ర, డీఏఓ, దేవరకొండ | నర్సింహారావు నయాబ్ తహసీల్దార్, మల్లేపల్లి | అశోక్‌రెడ్డి, సీఏ, ఏంఎమ్మార్పీ, నల్లగొండ | సురేందర్ సింగ్, ఆర్‌ఐ, మిర్యాలగూడ | యాదగిరి, ఎంపీడీఓ, నార్కట్‌పల్లి | రమేష్, ఎంపీడీఓ పెద్దవూర | మహేందర్‌రెడ్డి, ఎంపీడీఓ, తిప్పర్తి | చంద్రశేఖర్, ఏపీఓ, నల్లగొండ | కృష్ణ, ఏఓ, పంచాయతీ శాఖ, నల్లగొండ | పద్మ, ఎంపీఓ, చిట్యాల | అనిత, జేపీఎస్, మిర్యాలగూడ | నాగమణి, ఏడీఏ, మిర్యాలగూడ


నీరటి సాయికుమార్, ఈడీఎం, నల్లగొండ | కీర్తి, ఏఓ టెక్నికల్, నల్లగొండ | విద్యాసాగర్, హెచ్ఓ, నకిరేకల్ | శ్రీనివాస్, మత్స్యశాఖ, నల్లగొండ | గోపాలకృష్ణ, సూపరింటెండెంట్, డీడీ, సోషల్ వెల్ఫేర్ | ఐసాక్ రాజు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డీడీ సోషల్ వెల్ఫేర్ | పద్మనాభం, సీఏ, ఎస్‌ఈ కార్పొరేషన్ | విశాలాక్షి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, నల్లగొండ | రామకృష్ణవేణి, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, నల్లగొండ | మోహన్, సూపరింటెండెంట్, విద్యాశాఖ, నల్లగొండ | బాలు, సూపరింటెండెంట్, బాలభవన్, సాగర్ | లక్ష్మీపతి, జిల్లా సైన్స్ అధికారి | గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్, కేజీబీవీ, నల్లగొండ | శోభ, జూనియర్ లెక్చరర్, మిర్యాలగూడ | విజయ్‌ప్రకాశ్, ఏఈ, డిండి | సంతోష్‌కుమార్, ఏఈఈ, నల్లగొండ


మహ్మద్ ఆజామ్, టెక్నికల్ ఆఫీసర్, పబ్లిక్ హెల్త్, నల్లగొండ | హరీష్‌కుమార్, సర్వేయర్, దేవరకొండ | సైదులు, శానిటరీ జవాన్, నల్లగొండ | నాగిరెడ్డి, ఏసీపీ, నల్లగొండ మున్సిపాలిటీ | దిలీప్ భార్గవ్, ఏఈ, నల్లగొండ | 141 అబ్దుల్ రషీద్, మేనేజర్, హాలియా | నాగరత్నం రాజు, కోఆపరేటివ్ ఆఫీస్ | వీరేషలింగం, ప్రొహిబిషన్ ఎక్సైజ్, నాంపల్లి | శ్రీనయ్య, ప్రొహిబిషన్ ఎక్సైజ్, నల్లగొండ | రామకృష్ణారెడ్డి, హౌసింగ్ మేనేజర్, నల్లగొండ | జగమంత్, కమ్యూనిటీ ఆర్గనైజర్, దేవరకొండ | కరుణాకర్ యాదవ్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ | బాలమ్మ, సెక్రటరీ గ్రంథాలయ సంస్థ | ప్రశాంత్‌కుమార్, సబ్ రిజిస్ట్రార్, నిడమనూర్ | శాంతకుమారి, డీఈఈ మిషన్‌భగీరథ | ఎండీ సుఫియోద్దీన్, అసిస్టెంట్ హైడ్రోలజిస్టు


చంద్రశేఖర్‌రావు, అసిస్టెంట్ ట్రెజరర్ ఆఫీసర్ | రమేష్, ఇన్‌స్పెక్టర్, దేవాదాయ శాఖ | శైలజ, డీఈఈ, నల్లగొండ | అక్రమ్ బాబా, డాఫ్ట్‌మన్, నల్లగొండ | జగన్నాథం, సైట్ ఇంజనీర్, నల్లగొండ | ఎంఎం రాజు, వన్‌టౌన్ ఏఎస్సై, నల్లగొండ | రఘుపతిరెడ్డి, డీఎస్‌బీ, టూటౌన్ నల్లగొండ | డా.రాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్, నల్లగొండ | విజయలక్ష్మి, స్టాఫ్‌నర్సు, నల్లగొండ | అల్వాల రజిత, గ్రేడ్ 2 ప్రిన్సిపాల్, నల్లగొండ | నజీర్ తద్వీఅస్రఫ్ ప్రొఫెసర్, నల్లగొండ | సురేష్‌కుమార్‌రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ | ఆర్. లక్ష్మణ్ ఈఈ ఇరిగేషన్, మిర్యాలగూడ | వేణుగోపాల్‌రెడ్డి డిప్యూటీ డీఎంహెచ్ఓ | అబ్దుల్ జమీర్ డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజేషన్ నల్లగొండ | ఉమా మహేశ్వరి డీపీఎం ఎన్‌హెచ్‌ఎం

పురుగుల మందు తాగిన రైతు మృతి

దేవరకొండ: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు మృతిచెందాడు. డిండి మండలం రామాంతపూర్‌కు చెందిన నక్క ఆంజనేయులు(28) అత్తగారి గ్రామమైన దేవరకొండ మండలం పద్మట్‌పల్లిలో వ్యవసాయం చేస్తూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆంజనేయులు మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి తల్లి లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ నాగభూషణం తెలిపారు.

లబ్ధిదారులకు రూ.323కోట్ల ఆస్తుల పంపిణీ


మహిళలకు చెక్కు అందజేస్తున్న మండలి చైర్మన్ గుత్తా, కలెక్టర్, ఎస్పీ తదితరులు

నల్లగొండ : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, సబ్సిడీ రుణాల కింద రూ.323.25 కోట్ల ఆస్తులను రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మంగళ వారం పంపిణీ చేశారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా ఇతర కులాల వారిని వివాహం చేసుకున్న జంటలకు ఒక్కొక్కరికి రూ.2.50లక్షల చొప్పున 5జంటలకు రూ.12.50లక్షలను అందజేశారు. జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా సీఎం గిరి వికాసం కింద ఇద్దరు లబ్ధిదారులకు రూ.1.65లక్షల విలువైన విద్యుత్ మోటార్లు పంపిణీ చేశారు. అదే విధంగా జిల్లా సమాఖ్యకు బ్యాంక్ లింకేజి కింద రూ.316 కోట్ల విలువైన చెక్కులు అందజేశారు. మెప్మా ద్వారా బ్యాంక్ లింకేజి, పీఎం సహాయ నిధి, వ్యక్తిగత స్వయం ఉపాధి రుణాల కింద రూ.6.40కోట్ల విలేవైన చెక్కులు పంపిణీ చేశారు. 67 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.6.54కోట్లు, పీఎం సహాయ నిధి కింద 91 మంది వీధి విక్రయదారులకు రూ.17.40లక్షలు. వ్యక్తిగత స్వయం ఉపాధి కింద 10మందికి రూ.14 లక్షల రుణాలు అందజేశారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం ఈజీపీ కింద ముగ్గురికి రూ.11.87 లక్షలు, టీ.ప్రైడి కింద ఇద్దరికి వివిధ యూనిట్‌లకు రూ.6.27లక్షలు మొత్తం రూ. 18.15లక్షలు సబ్సిడీ కింద అందజేశారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆరుగురు లబ్ధి దారులకు స్వయం ఉపాధి కింద రూ.10.50 లోల రుణం మంజూరు చేయగా రూ.7.50 లక్షలను సబ్సిడీ కింద పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రవీంద్రకుమార్, భాస్కర్‌రావు, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, శ్రీనివాస్,ము న్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలపై పోలీసుల దాడి

భువనగిరి : భువనగిరి మండలం వీరవెల్లిలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాలపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. అక్కడ విక్రయిస్తున్న రూ. వేలు విలువ చేసే వివిధ రకాల కంపెనీల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తున్న జోసెఫ్, బీమరి మధులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివనాగప్రసాద్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు


చెన్నారపు అంజయ్య

నార్కట్‌పల్లి : వ్యక్తి అదృశ్యమయ్యాడు. నార్కట్‌పల్లి మండలం బి.వెల్లంల గ్రామానికి చెందిన నాయీబ్రాహ్మణుడు చెన్నారపు అంజయ్య కులవృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లిన అంజయ్య తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన వారి ఇళ్లతో పాటు బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదాబాబు తెలిపారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు


బోనాల ప్రదర్శన నిర్వహిస్తున్న జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థినులు


పరేడ్ గ్రౌండ్‌లో ప్రదర్శిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ శకటం

నల్లగొండ : స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కట్టుకున్నాయి. గౌతమి స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు బార్డర్‌లో ఆర్మీ నిర్వహించే యుద్ధానికి సంబంధించిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. అందేవిధంగా రాష్ట్ర పతి రోడ్డులోని బాలిక ఉన్నత పాఠశాల బాలికలు 3 రంగుల జెండాపై నృత్యప్రదర్శన నిర్వహించారు. లిటిల్‌ఫ్లవర్ విద్యార్థినులు ఘర్ ఘర్ తిరంగా అంటూ నిర్వహించి నృత్యాన్ని ప్రదర్శించారు. జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు తెలంగాణ బోనాల ప్రదర్శన నిర్వహించారు.

శకటాల ప్రదర్శన

వివిధ శాఖల సంక్షేమ పథకాలు, ప్రగతి వివరించేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అటవీ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ , సంక్షేమ శాఖలు, నల్లగొండ మున్సిపాలిటీ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అగ్ని మాపక వాహనాల శకటాలు ప్రదర్శించారు. ప్రత్యేక ఆకర్షణగా చిందు యక్షగానం, బంజారా నృత్య గిరిజన కళాకారులు ఎస్సీ కార్పొరేషన్ శకటం ముందు సాంప్రదాయ కళారూపం యక్ష గాన కళాకారులు వివిధ వేష ధారణలు ఆకర్షణగా నిలిచాయి. బీసీ, ఎస్సీ, గిరిజన, మైనార్టీ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ముందు గిరిజనుల బంజారా నృత్యం ఆకట్టుకుంది.